నిజం News
Voice of Truth
నిజం న్యూస్ ఛానల్లో పని చేయడానికి రిపోర్టర్లు కావలెను.
9848581888

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 12-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.




# మహిళలకు స్పెషల్ ఆఫర్..

# తక్కువ ధరలకు ఆటోలు..!

హైదరాబాద్,ఏప్రిల్,13: ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగు తోంది. సులభంగా డ్రైవింగ్ చేసే వీలుండడంతో మహిళలు సైతం వీటిని ఎక్కువగా వినియోగి స్తున్నారు. ఎలక్ట్రిక్ ఆటో డ్రైవర్లుగా మహిళలు సైతం పని చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఒమేగా సెకిల మొబిలిటీ కంపెనీ మహిళల కోసం ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పింక్ ఆటో రిక్షాలను చాలా తక్కువ ధరకే ఇస్తామని ప్రకటిం చింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా పింక్ ఆటో రిక్షాలను రూపొందిస్తున్నట్లు ఒమేగా సెకీ పేర్కొంది. దేశవ్యాప్తంగా మహిళా డ్రైవర్ల కోసం 2500 ఎలక్ట్రిక్ పింక్ ఆటో రిక్షాలను తక్కువ ధరలకే దశల వారీగా అందించనున్నట్లు తెలిపిం ది. తమ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ఢిల్లీలో ప్రారంభించినట్లు ఒమేగా సెకి తెలిపి ంది. అలాగే మహిళలకు ప్రభుత్వ బ్యాంకు నుంచి వెహికల్ లోన్ తీసుకుంటే వడ్డీలోనూ 1 శాతం రాయితీ సైతం లభిస్తుందని కంపెనీ తెలిపింది

### తజికిస్థాన్, మయన్మార్‌లలో..

# భారీ భూకంపం



తజికిస్థాన్‌లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4 పాయింట్లుగా నమోదైంది. ఆదివారం ఉదయం 9.54 గంటల ప్రాంతంలో భూమి కంపిం చడంతో జనం భయాందోళన కు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రాన్ని 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా, మయన్మార్‌లో నేడు మ రోసారి భూకంపం సంభవించింది. ఇక్కడి మీక్తిలియా ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు.




# ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలి..?

## కేటీఆర్ పై మంత్రి పొన్నం ఫైర్..!

హైదరాబాద్,ఏప్రిల్,13: కంచ గచ్చిబౌలి భూములకు సంబంధిం చి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు అర్ధరహితమని కొట్టిపారేశారు. కేటీఆర్ మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేటి నుండి భూభారతి




## భూభారతిపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష


### పైలట్ ప్రాజెక్టు కోసం మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడి ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్,ఏప్రిల్,13: ఈనెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభార తిపైఅధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీ క్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉ న్నతాధికా రులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహా లు, సూచనలను స్వీకరిస్తామనిపేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతల ను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.

### ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై

# రష్యా క్షిపణి దాడి...!

- టార్గెట్ చేసి మరీ దాడి చేసిందని ఢిల్లీలోని ఉక్రెయిన్ రాయబారి ఆరోపణ
- భారత్‌తో స్నేహం నటిస్తూ భారత వ్యాపార సంస్థలపై బాంబులు వేసిందని ఫైర్
- కీలకమైన మందులు నిల్వ చేసిన గోడౌన్ ను నాశనం చేసిందని ఆవేదన



భారత్ తో ప్రత్యేకమైన స్నేహబంధం ఉందం టూనే ఉ క్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి చేసిం దని ఆ దేశ రాయబారి ఆరోపిం చారు. ఉదయం కీవ్ నగర ంలోని ప్రముఖ ఫార్మా సంస్థ 'కు సుమ్' గోడౌన్ ను టార్గెట్ చేసి మరీ క్షిపణి దాడి చేసిందన్నారు. ఈ దాడిలో గోడౌన్ మొత్తంనాశన మైందని ఆయన వివరించారు. చిన్న పిల్ల లు, వృద్ధులకు అవసరమైన మందులు నిల్వ చేసిన గిడ్డంగి పూర్తిగా ధ్వం సమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదొక్కటే కాదు ఉక్రెయిన్ లోని భారత వ్యా పార సంస్థలను టార్గెట్ చేసి రష్యా దాడులు చేస్తోందని ఆరోపించారు. ఈ దాడికి సంబంధించి ఉక్రెయిన్ లోని బ్రిటన్ రాయబార కార్యాలయం కూడా ఓ ట్వీట్ చేసింది. కీవ్ నగరంలోని ఓ ప్రముఖ ఫార్మా కంపెనీ గిడ్డంగిపై రష్యా దాడి చేసిం దని, అయితే అది క్షిపణి దాడి మాత్రం కాదని వివరించిం ది. రష్యా డ్రోన్లు ఫార్మా గోడౌన్ పై దాడి చేశాయని పేర్కొంది.గోడౌన్ లో చిన్నారులకు, వృద్ధులకు అత్యవసర మైన మందులు నిల్వ చేసినట్లు తెలిపింది. కాగా, ఉక్రెయిన్ లోని ప్రముఖ ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ ఫార్మా యజమాని భారత్ కుచెందిన రాజీవ్ గుప్తా అని అధికార వర్గాల సమాచారం.

### పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్

# ఆందోళనలు..

## ముగ్గురి మృతి.. 138 మంది అరెస్ట్

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముర్షీదాబాద్‌లో ఆందోళన
- హింసాత్మకంగా మారిన ఆందోళనలు
- రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేదు: సువేందు అధికారి



**ముర్షీదాబాద్:** వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్‌లో జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ముగ్గురు మరణించారు. మరికొ ందరు గాయపడ్డారు. హింస నేపథ్యంలో పారామిలటరీ బలగాలను మోహరించాలన్న హైకోర్టు ఆదేశాలతో నేడు బలగాలను మోహరించారు. పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో దీనిని తాము చూస్తూ కూర్చోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం ప్రార్థనల తర్వాత మొదలైన ఆందోళనలు నిన్న కూడా కొనసాగాయి. ఆందోళన కాస్తా హింసాత్మకంగా మారడంతో ముగ్గురు మరణించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు 138 మందిని అరెస్ట్ చేశారు. ఈ అల్లర్లపై బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో హిందు వులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ ప్రజలు శాంతియు తంగా ఉండాలని పిలుపునిచ్చారు.




# కర్ణాటకలో చిన్నారి హత్య...

## పోలీసు ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం

### కర్ణాటక హుబ్బళ్లిలో ఐదేళ్ల బాలిక కిడ్నాప్, హత్య నిందితుడు నితీష్ కుమార్ (35) పోలీసు ఎన్‌కౌంటర్‌లో మృతి లైంగిక దాడి జరిగిందనే అనుమానాలు, కొనసాగుతున్న దర్యాప్తు

**హుబ్బళ్లి:** కర్ణాటకలోని హుబ్బళ్లిలో ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో అతను పోలీసు బృందంపై దాడి చేసి పారిపోయేందుకు యత్నించాడని, ఈ క్రమంలో ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో అతడు మరణించాడని అధికారులు ఆదివారం ధృవీకరించారు. ఈ ఘటనలో ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా గాయపడినట్లు వారు తెలిపారు. వివరాల్లోకి వెళితే, బీహార్‌లోని పాట్నాకు చెందిన నితీష్ కుమార్ (35) హుబ్బళ్లిలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, ఆపై హత్య చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి.



# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో.. అంతరాయం..!

హైదరాబాద్,ఏప్రిల్,13: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో త్వరలో జరగనున్న భారీ పునర్నిర్మా ణ పనుల దృష్ట్యా.. ప్రయాణికులకు కొంతఅసౌకర్యం కలగనుంది. స్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయికి అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా.. భారీ స్కై కాం కోర్స్, ఆధునిక లిఫ్టులు, ఎస్క లేటర్లు, కొత్త ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టను న్నారు. ఈ కీలకమైన పనుల కోసం ఏకంగా 115 రోజుల పాటు స్టేషన్‌లోని సగం ప్లాట్‌ఫా మ్స‌ను దశలవారీగా మూసివేయ నున్నారు. ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమ య్యే ఈ మూసివేత కారణంగా సుమారు 120 జతల రైళ్ల రాకపోకల్లో మార్పులు చో టుచేసు కోనున్నాయి. వీటిలో ఎక్కువ శా తం రైళ్లు సికింద్రాబాద్‌కు బదులుగా చర్లప ల్లి టెర్మినల్ నుండి రాకపోకలు సాగిస్తాయి. మరికొన్ని రైళ్లు నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల నుండి నడుస్తాయి. ఈ పునర్నిర్మాణ ప్రాజెక్టులో స్కై కాంకోర్స్ నిర్మాణం అత్యంత కీలక మైనది. ఇది దాదాపు 110 మీటర్ల వెడల్పు మరియు 120 మీటర్ల పొడవుతో రెండు అంతస్తుల్లో నిర్మించబడుతుంది.

# షారాజిపేట లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలేరు ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శరాజిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 - 1985 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం భువన సూర్య వెంచర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు గురువులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు.అనంతరం శాలువతో ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరగోపాల్, ఇలాకాంతం, సుభాష్ రెడ్డి, అప్పటి విద్యార్థులు రచ్చ రామ నరసయ్య, మహేష్, మధుసూదన్ రెడ్డి బుచ్చిరెడ్డి అంజయ్య మల్లేశం శ్రీనివాస్ మల్లేష్ విద్యాసాగర్ మల్లయ్య వెంకటేష్ లక్ష్మీనరసింహారెడ్డి మధుసూదన్ శోభన్ బాబు రామ్ నర్సయ్య బాలరాజు కృష్ణారెడ్డి చంద్రమౌళి రామ్ నర్సయ్య రవీందర్ రెడ్డి యాకోబ్ వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవా రత్న పురస్కారం




ఆలేరు ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవ రత్న పురస్కారం లభించింది.సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయన ఈ అవార్డును వారికి అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డు - 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది.ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయస్థాయి అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదగా గంగదారి సుధీర్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి,ప్రశంస పత్రంతో పాటు జాతీయ సేవా రత్న అవార్డును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ శ్రీనివాస రాజు,స్టేట్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,అనుపమ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



## - ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పేద మధ్యతరగతి మీద భారాలు మోపే విధంగా పరిపాలన సాగిస్తుందని ఆదానీ అంబానీ ల ఆస్తులు వందల రేట్లు పెరుగుతున్నప్పటికీ దేశంలో పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు దేశాన్ని అధోగతి పాలు చేశాయని పేదలు కడుపునిండా అన్నం తినే పరిస్థితిలేక కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు.ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశం 104వ స్థానానికి పడిపోయిందని,గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ పేదలకు ఉచితంగా ఇచ్చినటువంటి ఉజ్వల యోజన వినియోగదారుల పైన భారం మోపలేదని కానీ ఈ సారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు సైతం 50 రూపాయలు గ్యాస్ పెంచడం కేంద్ర ప్రభుత్వం దోపిడీకి నిదర్శనం అని అన్నారు.పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పరోక్షంగా ప్రభావం పడి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని వెంటనే నియంత్రణ కోసం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్,బొప్పిడి యాదగిరి,చెన్న రాజేష్,కాసుల నరేష్,మాదాని నవీన్,మోరీగాడి అశోక్,ఎండి మతిన్,చెక్క పరశురాములు,ఖలీల్,బర్ల సిద్ధులు,ఖడ్గం సుదర్శన్,సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం








## - ముఖ్య అతిథులుగా హాజరైన భువనగిరి ఎంపీ,భువనగిరి నకిరేకల్ మునుగోడు ఎమ్మెల్యేలు

చౌటుప్పల్,ఏప్రిల్ 13(నిజం చెబుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు.

### రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్...

పదవి అనేది అలంకారం కాదు ఒక బాధ్యత.ఆ బాధ్యతను గుర్తించి ప్రజలకు మంచి చేయాలి. రాబోయే రోజుల్లో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిని పెంచి, ప్రతి పండించే రైతులకు కూడా మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలన్న సంకల్పంతోటి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నపుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.గతంలో పాలించిన పార్టీ ఒక కుటుంబ పార్టీ,రాచరికంతో కొనసాగిన పార్టీ,వారికి వంగి వంగి దండాలు పెట్టిన వారికె మంత్రి పదవులు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ,బడుగు బలహీన వర్గాలు మరియు రైతుల పక్షపాతి అని అన్నారు. కరెంటు గురించి మాట్లాడే అర్హత ఏ పార్టీకి లేదు.కాంగ్రెస్ అంటేనే కరెంటు కరెంటు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని, గతంలో రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచితంగా కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతం అని అన్నారు.రైతు రుణమాఫీ కొంతమంది రైతులకు ఇవ్వాల్సి ఉంది అది వాస్తవమే. డబల్ బెడ్ రూమ్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పేదలను మోసం చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తుంది.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు పాలయ్యారు.మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించే బాధ్యత రాజగోపాల్ రెడ్డి గా నేను కృషి చేస్తానని తెలిపారుప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది,ఎంపీ సీటు గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానన్న హామీ వాస్తవమే. నాకు మంత్రి పదవి ఇస్తే కిరీటం కాదు ఒక బాధ్యతగా వ్యవహరిస్తనాలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదేపదే అడుగుతుంటే చాలా బాధేస్తుంది. ఒకాయన అంటాడు ఒక ఇంట్లో ఇద్దరి మంత్రి పదవులు ఎలా ఇస్తామని?దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్ లో యూసుఫ్ పటాన్,ఇర్ఫాన్ పటాన్ ఇద్దరు అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహిస్తే లేనిది,మంత్రి పదవులు ఇద్దరు ఇస్తే తప్పా అని మండిపడ్డారు.మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదు.కెపాసిటిని బట్టి వస్తుంది.30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానరెడ్డి కి ఈరోజు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చింది.హైదరాబాద్,మహబూబ్ నగర్,మెదక్,కరీంనగర్ నిజామాబాద్,మల్కాజ్ గిరి,లాంటి జిల్లాల్లో పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించ డానికి రాష్ట్ర మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు ఇస్తే ఆ నియోజకవర్గాలలోని ఎంపి లు గెలవలేదు. కానీ భువనగిరిలో పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించడానికి ఒక ఎమ్మెల్యేగా భువనగిరి పార్లమెంటుకు ఇన్చార్జిగా ఉండి,ఎంతో కష్టపడి భువనగిరి ఎంపీ సీటును గెలిపించానని గుర్తు చేశారు.కెసిఆర్ ను పెద్దదింపాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కేసీఆర్ ను గద్దె దింపిన.అది నా కమిట్మెంట్. నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు జానా రెడ్డి లాంటి వ్యక్తులు మహాభారతంలో లాగా ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు.రాజగోపాల్ రెడ్డి అంటే గల్ల ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే పొజిషన్లో ఉండడు.

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కామెంట్స్...

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.ఎక్కడ సంతకం చేయమన్నా చేస్తాం.రాజకీయాల్లో ఒక భిన్నమైన సేవా దృక్పథం ఉన్న ఏకైక వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.రాజగోపాల్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తికి పార్టీ మంత్రి పదవి ఇస్తే పార్టీ,ప్రభుత్వం మరింత బలపడుతుందని మేము భావిస్తున్నాం.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మీద విజన్, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కామెంట్స్ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూర్తి పట్టు ఉంది.ప్రజల్లో,అభిమానుల్లో రాజగోపాల్ రెడ్డి స్థానం ఎప్పటికీ సుస్థిరంగా ఉంటుంది.చౌటుప్పల్ లాంటి పెద్ద వ్యవసాయ మార్కెట్ ను దళితులకు కట్టబెట్టి రాజగోపాల్ రెడ్డి సామాజిక సమానత్వాన్ని చాటుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నటికీ సాధ్యం కానీ బీసీ రిజర్వేషన్,ఎస్సీ రిజర్వేషన్ లను సాధ్యం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలిపారు. రాజగోపాల్ రెడ్డికి జిల్లాలో కాదు రాష్ట్రమంతా అభిమానులు ఉన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లోకి వస్తే తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడుతుందని నమ్మకంతోనే ప్రజలు అప్పుడు భావించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కామెంట్స్కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం వచ్చిన ప్రభుత్వం.పదేళ్ల తర్వాత ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతోనే ముందుకెళ్తుంది. మంచి పథకాలలో వైఫల్యాలను సృష్టిస్తూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారు.ప్రజలు వీటన్నిటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. 7 లక్షల కోట్ల అప్పు చేసి కేసీఆర్ పారిపోయిండు. చౌటుప్పల్ మండలంలో పత్తి కొనుగోలు (సిసి) కేంద్రాన్ని కేంద్రమంత్రులతో మాట్లాడి త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.చామల కిరణ్ కుమార్ రెడ్డి అనే నేను పెద్ద పాపులర్ పర్సన్ కాదు, పార్టీలో కింది స్థాయి నుంచి కష్టపడితే పార్టీ నాకు టికెట్ ఇస్తే నా గెలుపును తన భుజంపై వేసుకొని గెలిపించిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి గారు బాధ్యత తీసుకుంటేనే నేను గెలుస్తా అనే నమ్మకంతో రాజగోపాల్ రెడ్డినీ సీఎంతో స్వయంగా మేమే వెళ్లి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఎంపీగా గెలిపిస్తే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమేతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి క్రియాశీలక పాత్ర రాజగోపాల్ రెడ్డిది2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లీడర్లను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు,రాష్ట్ర వ్యాప్తగా ఉన్న రాజగోపాల్ రెడ్డి అభిమానించే ఎమ్మెల్యేలు సైతం రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని ముందుకు రావాలి. హెచ్ సి యు యూనివర్సిటీ భూములపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మోగదాల రమేష్ గౌడ్ భక్తుల విప్లవ కుమార్ గౌడ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచ్ లు మరియు మాజీ వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్యకు ఘన నివాళి

## - మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ
## - శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్
## - వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 13(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...మా బాబాయి డాక్టర్ దరిపల్లి రామయ్యను అందరూ వనజీవి రామయ్యగా పిలుస్తూ ఉంటారు. మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు,పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు.దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ...మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి,మొక్కలు పెంచాలి,మొక్కలను సంరక్షించాలని,రామయ్య ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు,గుట్టలు,లోయలు,నీటి సౌకర్యం ఉండే దగ్గర,సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి పరితపించేవాడు.నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదదే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య బలంగా నమ్మేవారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు.వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య, ఈలోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ,హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ...వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ మరియు ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి,వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా



తోపాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్ధన్,నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాశ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణకార్మికసంఘం జిల్లా కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు

**- ఎన్నికకు సహకరించిన రాష్ట ఏఐటియుసి నాయకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు-నూనె వెంకటేశ్వర్లు**

డిండి(గుండ్ల పల్లి)ఏప్రిల్ 13 నిజంచెపుతాం:భవన నిర్మాణ కార్మిక సంఘం నల్గొండ జిల్లా ఏడవ మహాసభ ఎస్వీఆర్ ఫ%శీ%క్షన్ హాల్ లో జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి గా డిండి మండల%శీ% తవకలాపూర్ గ్రామానికి చెందిన నూనె వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగ నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేసే తన సేవలను గుర్తించి తిరిగి రెండవ సారి ఎంపిక చేసినట్లు ఆయనచెప్పారు.జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని చెప్పారు.నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర(ఏ ఐ టి యు సి). నాయకులకు, భవన నిర్మాణ కార్మికుల సంఘం



నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం గ్యాస్,పెట్రోల్, డీజిల్ పై పెంచిన ధరలనువెంటనే తగ్గించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**

చౌటుప్పల్,ఏప్రిల్13 (నిజం చెపుతాం):భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం డీజిల్,పెట్రోల్ పై ధరలు మరియు గ్యాస్ పై పెంచిన 50 రూపాయలు వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.పెంచిన ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.పెంచిన ఇంతకుముందు 860 రూపాయల నుండి 910 పెరగడం మూలంగా పేద మధ్య తరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సర కాలం నుండి పెట్రోల్,డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరలను ఇష్టానుసారము పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారము పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మోయలేని నక్కపై తాటి పండు పడిన పందంగా ఉన్నదని,ధరల మీద ధరలు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజలపై గ్యాస్ పెంచడం ఎంతవరకు సభ సబబు అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం పేద ప్రజలపై పెనుబారం మోపుతుందని ఆరోపించారు.పెంచిన



గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మున్సిపల్ కార్యదర్శి గోశిక కర్ణాకర్ మండల కమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,బోయ యాదయ్య,పొట్ట శీను,పల్లె మధు కృష్ణ,కొండే శ్రీశైలం,ఆదిమూలం నందీశ్వర్,శాఖ కార్యదర్శిలు రత్నం, శ్రీకాంత్,నేరేడు మహేష్,బాలగోని బాలరాజు,ఇట్టెబోయిన శేఖర్,గండని మహేష్, మానే సాలయ్య, తదితరులు పాల్గొన్నారు. ధరలను తగ్గించేంత వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే అవకాశం కల్పించాలి

**ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు**

ఆలేరు ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల భవన నిర్మాణ కార్మికుల ముఖ్యుల సమావేశము విరబోయిన స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోరేటి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థానికంగా ఉండే తాపీ కార్మికులకే అవకాశం కల్పించాలని అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ పథకం కింద 25 వందల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1996లో ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకున్న వారికి క్లెయిమ్స్ అందడం లేదని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తంబు విధానం వల్ల కార్మికులు నష్టపోతున్నారని,వారు వారి యొక్క బెనిఫిట్స్ కోసం లేబర్ ఆఫీసు చుట్టూ తిరగడం వల్ల వాళు చాలా ఇబ్బంది పడుతున్నారని,వెంటనే మీ తంబ్ విధానాన్ని రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 15న మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆలేరు మండలం నుండి మహాసభకు ప్రతినిధులు



హాజరుకావాలని ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,ఏఐటీయుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పొన్నబోయిన రవి,గిరబోయిన స్వామి,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు,మోతే భవాని,సంధ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాంసాహార వంటకాలతో అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు),ఏప్రిల్ 13: -సుమారు మూడు రకాల మాంసాహార వంటకాలతో కాకినాడలోని టూ టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో భారీ ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి అమితంగా ఇష్టపడే మాంసాహార వంటకాలతో అన్న వితరణకు అక్కడికి హాజరైన వారికి ప్రసాదంగా అందించారు. ఉగాది ఉత్సవాల ముగింపు సందర్భంగా పురస్కరించుకొని ఆదివారం శ్రీ నూకాలమ్మ ఆలయం వద్ద ఈ అన్న వితరణ కార్యక్రమానికి భారీ స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో మాంసాహారంతో కూడిన వంటకాలను అన్నదానం చేయడం ఆనందకర పరిణామమన్నారు. ఎంతో మంది పోటీపడి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించేందుకు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. అందరూ మతసామరస్యాన్ని పాటించి మేలు చేయాలని కొండబాబు సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎటువంటి మత ఘర్షణలు తలెత్తకుండా అందరూ సంయమనం పాటించడం హర్షించదగ్గ విషయమని కొండబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తలాటం నాని, కార్యనిర్వాహణాధికారి ఉండవల్లి వీర్రాజు, నాయకులు తలాటం సత్య, పసుపులేటి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి శివ, చెన్నంశెట్టి గోవిందరాజులు, ఆకుల శ్రీనివాస్ , బడే కృష్ణ మండపాక దుర్గాప్రసాద్, ఇంకా ఆలయ కమిటీ సభ్యులు చెన్నంశెట్టి దుర్గాభవాని, దవులూరి నాగమణి, గొట్టుముక్కల రమణ రాజు, మాసిం శ్రీను, రాజు, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు

# లారీ ఢీకొని వ్యక్తి మృతి..

చౌటుప్పల్,ఏప్రిల్ 13(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధి ఆరెగూడెం స్టేజి వద్ద లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కుంట్లగూడెం గ్రామానికి చెందిన వెల్గ నర్సింహ రెడ్డి (52)తన ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ ఏపీ29ఏఈ2034 పై కుంట్లగూడెం గ్రామం నుండి తన కుమార్తె ప్రవంతి గ్రామమైన, నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామానికి ఆరెగూడెం గ్రామం మీదుగా ప్రయాణిస్తుండగా,దారిలో అతను ఆరెగూడెం స్టేజి వద్దకు చేరుకొని,స్టేజి వద్ద యు-టర్న్ తీసుకుంటుండగా,ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో,హైదరాబాద్ నుండి విజయవాడ వైపు డ్రైవర్ అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్న జీజే12బి జెడ్ 5312 నెంబర్ గల లారీ వెనుక నుండి మా రెడ్డిని ఢీకొట్టింది.లారీ డ్రైవర్ ఎటువంటి హారన్ వేయకుండా,నిర్లక్ష్యంగా నడిపి అతన్ని వెనుక నుండి ఢీకొట్టాడు. అతను బైక్ పై నుండి ఎగిరిపడి,తలకు తీవ్ర గాయాలై,అక్కడికక్కడే మరణించాడు. కాబట్టి,లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకుని,మాకు న్యాయం చేయాలని మృతుని భార్య వెల్గ లక్ష్మి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలియజేశారు.



# తాగుడుకు వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ అవగాహన ర్యాలీ...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) ఏప్రిల్ 13:-కాకినాడ రూరల్ మండలం వాకలపూడి లో కాకినాడ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ అధికారుల చే మద్యం తాగుడుకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు అనంతరము ర్యాలీ నిర్వహించారు. స్థానిక యాదవ పేట కమ్యూనిటీ హాల్ నందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామలు పై ఏర్పాటు చేసిన కేర్ జిల్లా కమిటీ మరియు కాకినాడ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో, తక్కువ కాలంలో ఆరోగ్యంపైఎక్కువ ప్రభావాలు చూపించే మద్యం తాగడంపై అవగాహన కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలు పై అవగాహన కల్పించారు .మరియు డి ఎడిషన్ సెంటర్, నవోదయ వారు నాటుసారే నిర్మూల కార్యక్రమంను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేయూత ఎన్జీవో నాయకులు,వాకలపూడి గ్రామ పెద్దలుతో పాటుగా కాకినాడ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్




డాక్టర్ వై చైతన్య మురళి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఎం కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ జయ మౌనిక, ఇన్స్పెక్టర్లు రామ్మోహన్రావు, నిరంజన్ రావు, ఎస్సై కుమార్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బి.ఆర్.యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

డిండి ఏప్రిల్13 నిజంచెపుతాం:డిండి మండలం చెర్కుపల్లి స్టేజ్ వద్ద శ్రీ బంజారా భగత్ సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ని ముఖ్య అతిథిగా భారత రాష్ట సమితి దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది రమేష్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మనసు ప్రశాంతతకు ఉల్లసాని ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు ఇరు జట్లకు మధ్య స్నేహభావాలతో కలిసిమెలసి గెలుపు ఓటములు సహజం అను స్నేహబందలతో ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దా



తండ మాజీ సర్పంచ్ వెంకటేష్ రమేష్ మాజీ ఎంపిటిసి సరియ నాయక్. పూల్ సింగ్ నాయక్ బాలాజీ నాయక్ మరియు ఆర్గనైజర్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఆర్ నిధులతో పార్క్ కి శంకుస్థాపన...రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ..





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 13:-కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేట ఎఫ్. సీ.ఐ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న పార్క్ కి రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ శంకుస్థాపన చేశారు. సుమారు 45 లక్షల జెమిని ఆయిల్స్ వారి సీఎస్అర్ నిధులతో పార్క్ కి శంకుస్థాపన చేసి నిర్మాణం చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం లో రోడ్ల నిర్మాణం తో పాటు పార్క్ లు అభివృధి చేస్తున్నామని తెలిపారు. చాలా చోట్ల శివారు ప్రాంతల్లో చెట్లు ఉండే చోట బహిరంగంగా మద్యం సేవిస్తూ, గంజాయి సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెట్లను తొలగించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారని అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో జెమిని కంపెనీ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కళ్యాణ్ భార్గవి

ఆలేరు ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హనుమాన్ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర కు ముఖ్యఅతిథిగ కళ్యాణ్ భార్గవి హాజరయ్యారు.వారికి బిజెపి పట్టణ కమిటీ సభ్యులు బజరంగ్దళ్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్,మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి,యాదగిరిగుట్ట అధ్యక్షుడు కర్రె ప్రవీణ్,బొట్ల సంపత్,కంతుల శంకర్,బైరి మహేందర్ గౌడ్,భోగ శ్రీనివాస్,బజరంగ్దళ్ నాయకులు కటకం భాను,టింకు,కటకం బాలరాజు,ఆనంద్,నగేష్,మున్న,అమరేందర్,ప్రశాంత్,భాను మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# టీటీడీ గోమరణాలపై అసత్య ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్న వైసీపీ

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 13 :ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలు మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.కొండబాబు మాట్లాడుతూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి దేవస్థానం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గోశాలలో ఆవులను చంపేస్తున్నారనీ తప్పుడు ప్రచారం చేస్తూ హిందూ మనోభావాలు దెబ్బతినేలా కుట్రలు పన్నుతున్నారని, గోసాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని, వృద్ధాప్యం మరియు ఇతర వ్యాధులతో కొన్ని ఆవులు మృత్యువాత పడడం జరిగితే, వాటిని కూడా వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, గో సంరక్షణ గోసాలపై టీటీడీ దేవస్థానం ప్రత్యేక దృష్టి సారించి గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గోసాలను సందర్శించిన భక్తుల సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే పరిశుభ్రత లేదంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదా న్ని కూడా కల్తీ చేసి భక్తులు మనోభావాలు దెబ్బతీసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తిరుమల లడ్డు ప్రసాదం నాణ్యత పెంచడం జరిగిందని, అవినీతి




అక్రమాలతో టీటీడీ ఖజానాని దారి మల్లించి, ప్లాస్మా టీవీలు కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, డాలర్ల మాయం వంటి దుశ్చర్యలకు పాల్పడిన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయిని, మత విద్వేషాలు రెచ్చగొట్టి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలాటం నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, తలాటం సత్య, చెన్నంశెట్టి గోవిందరాజులు, జొన్నాడ వెంకటరమణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారం , పెంచిన వంట గ్యాస్ ధరను పెట్రోల్, డీజిల్ వెంటనే ఉపసంహరించుకోవాలి

### - పేద ప్రజల నడ్డి విరుస్తున్న ధరలు
### - మండల నాయకులు జన్ను రమేష్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 13(నిజం న్యూస్) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని ప్రశ్నించారు.




అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు

# నిరుద్యోగుల అభివృద్ధికి రాజీవ్ యువ వికాసం

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 13 : నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణకు 14వ తేదీ చివరి తేదీ కావడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.14వ తేదీ సెలవు అయినప్పటికీ రాజీవ్ యువ వికాసం పథకానికి చివరి తేదీ కావడంతో దరఖాస్తులు చేయడానికీ పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులు కొరత రాకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తు దారులకు దరఖాస్తు ముట్టినట్లు రశీదులు



ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..





కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 13 :- శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం చేబ్రోలులో దొరగారి హాస్పిటల్ దగ్గర గజరాజు సీతారామస్వామి వారి హాస్పటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్సం కురాత్రి చంద్రశేఖర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవాల వివరాలను డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని గజరావు సీతారామస్వామి ఆసుపత్రిలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చేబ్రోలు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ చేబ్రోలు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిర్వహించిన ఈ కంటి వైద్య శిభిరానికి సుమారుగా 200 మంది కంటి పరీక్షలకు హాజరయ్యారన్నారు. వివిధ పరీక్షల అనంతరం 80 మందికి ఆపరేషన్ల అవసరమైనట్లు డాక్టర్లు గుర్తించారన్నారు. వీరందరికీ కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిచడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పూజారెడ్డి, రహీమ్ మున్నిసా, రావు నవీన్ కుమార్, పి.సత్యనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడమే పరిరక్షణ పాదయాత్ర ఉద్దేశ్యం

తంగళ్లపల్లి, ఏప్రిల్ 13, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగల్లపల్లి మండల లోని ఓగులాపూర్, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగింది, పార్టీ కార్యకర్తలు, ప్రజలతో గ్రామాల్లో పార్టీ జండా ఎగరవేసి గ్రామస్తులతో కలసి గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ కుల,మత రాజకీయాలనుండి రాజ్యాంగం ను కాపాడు కోవాలని పిలుపునివ్వడం జరిగిందిగత పది సంవత్సరాలుగా ప్రశ్నించే హక్కును హరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగాంధీ చూపిన ఆహింస మార్గంలో, అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని కాపాడుకోవాలని తెలియ చేయడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,మాట నిలబెట్టు కునే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం తెలిపిన నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, మహిళా కమిటీ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# గార్లకు చెందిన రాష్ట్ర పంచాయత్ పరిషత్ అధ్యక్షునిగా జలీల్ నియామకం.

గార్ల, ఏప్రిల్ 13, నిజం న్యూస్ :- సుదీర్ఘ రాజకీయ జీవితంతో పాటు అల్ ఇండియా పంచాయత్ పరిషత్ లో పలు శాఖలలో వివిధ పదవులకు సేవలు అందించిన గార్లకు చెందిన ఎమ్ ఏ జలీల్ తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అఖిల భారత పంచాయత్ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు అశోక్ చౌహన్ ఢిల్లీలో అందజేసినట్లు జిలిల్ తెలిపారు. జలీల్ మాట్లాడుతూ పంచాయత్ పరిషత్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ పంచాయత్ పరిషత్ పనిచేస్తుందని,రాజీవ్ గాంధీ తీసుకు వచ్చిన73,74 రాజ్యాంగ సవరణలు అమలయ్యేలా కృషి చేస్తామని అలాగే సర్పంచ్ లు, స్థానిక సంస్థల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడమే కాకుండా ఆయా సమస్యలు సత్వరం పరిస్కారం పొందేలా కృషి కమిటీ తరఫున కృషి చేస్తామని వర్కింగ్ కమిటీ నియామకాలను పూర్తి కూడా చేస్తామని తెలిపారు. అధ్యక్షునిగా ఎన్నికైన జలీల్ ని సంస్థ జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు సుబోద్ కాంత్ సహాయ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ చౌహన్, జాతీయ ప్రధాన కార్యదర్శులు అనిల్ శర్మ, ధ్యాన్



పాల్, జన్ను రామ చంద్రయ్య, చిదంబర్ రెడ్డి మరియు ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్త విజయ్ వర్మ పాకలపాటి, గార్లకు చెందిన, పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు పలు రాజకీయ వర్గాల నాయకులు, అభినందనలు తెలిపారు.

# గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిజెపి గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం



తంగళ్లపల్లి, ఏప్రిల్13, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ, అంకిరెడ్డిపల్లి గ్రామల్లో గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ గావ్ చలో, బస్తి చలో కార్యక్రమాన్నీ నిర్వహించిన బిజెపి నేతలు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి ధేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అనేక మంచి కార్యక్రమాలు అలాగే పథకాలు, మోడీ దేశం కోసం పడుతున్న శ్రమ, మన దేశాన్ని ప్రపంచంలో మొదటి స్థానంలో వుంచే మహా యజ్ఞం చాలా గొప్పదని, కావున మనం రేపటి భవిష్యత్తులో కూడా అందరం తెలంగాణాలో బీజేపీని అధికారంలోకి తీసుకు రావాడానికి మనందరం కూడా చేయూత నందిద్దాం అని గ్రామస్తులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిందం నరేష్, చిలగాని నరేష్, చిదురాల శ్రీధర్, శేరిపురం బాబు, మామిడాల శ్రీనివాస్, మంచి కట్ల ప్రసాద్, కైరంకొండ యాదగిరికి, ఎర్ల అశోక్, ఎనగందుల గోపి, గుండు నారాయణ, బైకా పరుశురాములు, కూరపాటి నారాయణ, ఎనగందుల లోకేష్, ఎనగందుల మల్లయ్య, బాలాజీ, గాజుల కృష్ణహరి, ఎనగందుల స్వామి, ప్రభాకర్, కొండి నాగరాజు, బోగ రాజేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని 'ఢీ' కొట్టిన కారు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 13: భూపాలపల్లి కేంద్రంలోని ఎన్ హెచ్ 353సి ఎడమ వైపున మైసమ్మ గుడి సమీపాన కారు ప్రమాదం. వివరాల్లోకి వెళితే... ఆదివారం అతివేగంతో వచ్చిన నలుపు రంగు కారు (టీఎస్08ఈఎన్7770), హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో స్తంభం ఒరిగి రోడ్డుపైకి రావడం జరిగింది. ఈ సంఘటన స్థానిక కలెక్టర్ ఆఫీస్ ప్రధాన రహదారిపై మైసమ్మ టెంపుల్ కొద్ది దూరంలో జరిగింది. ఢీ కొట్టిన వ్యక్తికి గాయాలు కాగా స్థానిక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, విద్యుత్ సిబ్బంది చే వెంటనే మరమ్మతులు చేపించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా మాజీ స్పీకర్ వర్ధంతి వేడుకలు



చందుర్తి ఏప్రిల్ 13(నిజం న్యూస్):చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి కనకరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీమరాజు కనకరాజు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేసినరు మహనీయుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వం లో ఆయన కుమారుడైన మంత్రివర్యులు శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికీ కృషి చేస్తున్నారు ప్రజా నాయకుడిగా నిలిచాడని అన్నారు అలాగే వారి చిన్న కుమారుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ సీను బాబు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచులు కిషన్, తిప్పని నారాయణ, బీమారాజ్ ఆనందం, బూమయ్య, తిప్పని నర్సయ్య, బుచ్చయ్య, పత్తిపాక రాజయ్య, రాజేష్, శంకర్,జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రావుల

**- గ్రామ దేవతలు మన సాంప్రదాయ సంస్కృతికి చిహ్నాలు**
**- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఏదుల మండలం చెన్నారం గ్రామ చౌడేశ్వరి దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి గ్రామ అభివృద్ధికి నిరంజన్ రెడ్డితో పాటు నా సహకారం ఉంటుంది. రేవల్లి మండలం చెన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమములో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ గ్రామదేవతలు మన సాంప్రదాయ సంస్కృతికి చిహ్నాలు నిలుస్తాయని ఈ పండగలు ప్రజలలో భక్తిప్రభత్తులు,ఐకమత్యం పెంచుతాయని అన్నారు.అదేవిధంగా బాలికలను మంచిగా చదివించాలని బాలికలు పట్టుదలతో చదివి కుటుంబ వ్యవస్థకు అండగా ఉంటారని దీనికి నిదర్శనం 9మాసాలు అంతరిక్షములో ఉన్న సునీత విలియమ్స్ అని కొనియాడారు. బాల్యవివాహాలు చేయవద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి కూడా పాల్గొనాల్సి ఉండే అని వారు మరోసారి దేవాలయాన్ని సందర్శిస్తారని అన్నారు.గ్రామస్థులు రావులను ఊరేగింపుగా ఆహ్వానించి ఆలయ మర్యాదలతో సన్మానించారు.రావుల ఆలయ కమిటీ సభ్యులను ఒగ్గుకథ చెప్పే గాయకులను ఘనంగా సన్మానించారు.రావుల వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,రాజు రెడ్డి,రమేష్, ఆశన్న,బాలు చిన్నయ్య,శ్రీశైలం,సంజీవ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిట్టు మరణం స్నేహితులకు తీరని లోటు

**- వాకిటి మిత్రునికి అశ్రు నివాళి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణంలో అందరివాడిగా గొప్ప క్రీడాకారునిగా అందరి మన్ననలు పొందిన కిట్టు ఎలియాస్ నాగేశ్వరరావు ఆకస్మిక మరణించినందుకు చింతిస్తూ మాజీ మున్సిపల్ వైస్ వాకిటి శ్రీధర్ మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్ పూజా వేంకటేశ్వర్ రెడ్డి రవీందర్ బాస్కర్ కోడెర్ రఘు వారి మిత్ర బృంద%శీ% ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు వారి ఆత్మ శాంతి చేకూరాలని దేవుని ప్రార్థన చేశారు



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది ఒక్క బిజెపి మాత్రమే

**- షాద్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా,షాద్ నగర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో, పట్టణంలోని వివిద కాలనీలో ఉన్న డా॥ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఈరోజు ఘనంగా పాలాతొ శుద్ధి నిర్వహించారు. సమాజానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు అందించిన డా॥అంబేద్కర్ సేవలను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ దేశముఖ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య, యువ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్, పట్టణ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రవి గౌడ్, నాయకులు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా॥ బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గం ప్రజలందరికీ ప్రేరణ కలిగించేదిగా ఉందని, బీజేపీ పార్టీ సామాజిక సమానత్వానికి కట్టుబడి ఉందని తెలిపారు.

# వివాహానికి హాజరైన ఏదుల యువకులు..

హైదరాబాద్ రిపోర్టర్ (నిజం చెపుతాం)13 హైదరాబాదు ఎల్బి నగర లో భాగ్య నగర్ పంక్షన్ హాల్ లో నేడు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృపాకర్ రెడ్డి బామ్మర్ది కుమార్తె వివాహానికి హాజరైన ఏదుల గ్రామానికి చెందిన యువకులు. వధూవరులను ఆశీర్వదించిన, రాగిరి కేశవులు, జయ ప్రకాష్, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అబ్దుల్లా,



# 5 లక్షల రూపాయలతో కురుమ సంఘం భవనానికి భూమి పూజ

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)మనూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామంలో గతం లో బీరప్ప జాతర మహోత్సవం కార్యక్రమానికి వెళ్ళినప్పుడు కురుమ సంఘం సభ్యులు పెద్దలు కురుమ సంఘం భవనాన్ని గ్రామంలో ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే గారికి అడగక వారు ఈరోజు వారి గ్రామానికి వెళ్లి వారి కోరికను నెరవేర్చి 5 లక్షల రూపాయలతో కురుమ సంఘం భవనానికి భూమి పూజ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం కురుమ సంఘం సభ్యులు కురుమ సంఘ భవనాన్ని మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి, బ్రాహ్మన%శీ%ద్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, సిద్ధ రెడ్డి ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తుమ్నూర్ గ్రామ పెద్దలు కురుమ సంఘం పెద్దలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్..

**- మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన**
**- ముఖ్యఅతిథిగా సెల్వ రాజు**
**- సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ ఇటీవల నూతనంగా ఏర్పాటయింది ఈ సందర్భంగా హైదరాబాదులోని రెడ్ క్రాస్ భవన్ లో ఏర్పాటు చేసిన నూతన కమిటీ తొలి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి కన్స్యూమర్ కాన్ఫడే రేషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సెల్వ రాజు మరియు ఆ సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు వారి బాబు ముఖ్య అతిథులుగా, కన్స్యూమర్ కనపడి రేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి భూపాలం సతీష్ బాబు ( ఆంధ్రప్రదేశ్ ) మరియు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ హరిప్రియ హాజరయ్యారు. కన్స్యూమర్ కనపడేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అయిన డాక్టర్ భీమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో తొలుత తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ కాన్ఫిడేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి కె ఎస్ సుప్రభా హత్వార్ తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ కాన్ఫిగరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ తొలి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సిసిఐ డాక్టర్ సెల్వ రాజు ని మరియు జాతీయ ఉపాధ్యక్షులైన డాక్టర్ హరిబాబు ని ఈ సమావేశానికి కోరిన వెంటనే తెలంగాణ రాష్ట్రానికి వచ్చి మాలో నూతన చైతన్యం కలిగించాలని, తెలంగాణ రాష్ట్ర కమిటీ చేపట్టబోయే భవిష్యత్తు కార్యాచరణ, వాటి అమలుపై సూచనలు మరియు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ ప్రెసిడెంట్ డాక్టర్ సెల్వరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీసీఐ కమిటీకి ఎంపికైన ప్రతి సభ్యులకు నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు అని వారు భవిష్యత్తులో ఈ కమిటీ తరఫున తెలంగాణ రాష్ట్రంలోని వినియోగదారులందరినీ చైతన్యం చేస్తూ వారు భవిష్యత్తులో మోసపోకుండా చేయడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మీరు చేపట్టబోయే చైతన్య కార్యక్రమాలు నా భూతో నా భవిష్యత్తుగా ఉండటమే కాక వినియోగదారుల నష్టపోకుండా ఏర్పాటుచేసిన చట్టాలపై అవగాహన కల్పించుకొని తద్వారా మీరు మీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల వారిని చైతన్యం చేస్తూనే కన్స్యూమర్ కాన్ఫిడేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ అభివృద్ధి పథంలో పయనించేలా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నే దేశంలో అమలవుతున్న రక్షణ చట్టాల్లో బాగాలేనా ఆగ్మార్క్ పైన ఎఫ్ ఎస్ ఐ యాక్ట్ పైన తగిన అవగాహన కల్పించుకొని వినియోగదా లు రక్షణ చట్టాలతో నష్టపరిహారం పొందేలా చేయాలన్నారు. ఇందులో భాగంగా దేశంలో అమలవుతున్న బి ఐ ఎస్ కేర్ ఆఫ్, అప్రకటిత ప్రకటనలపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అంశాలవారీగా తెలియజేశారు.జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ భారతదేశంలో వినియోగదారుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన చట్టాలు వాటిలో ఏర్పాటుచేసిన రూల్స్ పై నూతనంగా ఎన్నికైన కమిటీలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్యాకేజ్ కమాడిటిస్ యాక్ట్, లీగల్ మెట్రాలజీ ఆక్ట్ పై అవగాహన కల్పించారు. కన్స్యూమర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిన డాక్టర్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ కార్పొరేషణ్ ఆఫ్ ఇండియా నూతన కమిటీ శుభాకాంక్షలు తెలుపుతూ వారు గతంలో చేసిన సేవలతో పాటు నీటి నుండి సీసీఐ తరఫున చేపట్టబోయే భవిష్యత్తు కార్యాచరణ పైన తగిన సూచనలు ఇవ్వడమే కాక ఆయా కమిటీలు వారి ప్రాంతాల్లో సీసీఐ తరఫున ఏ ఏ చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి, వాటికై తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన సూచనలు అందించారు అలాగే భవిష్యత్తులో నేడు ఎలాగైతే ప్రతి సభ్యుడు సహకరించాడో అలాగే సహకరించినప్పుడే సీసీఐ ముందుకెళుతుందని, తెలంగాణ రాష్ట్ర కమిటీ కి జాతీయ స్థాయి నాయకులు సహాయ సహకారాలు అందించినప్పుడే తెలంగాణ రాష్ట్రం లో సీసీఐ అభివృద్ధి చెందుతనడంలో ఎలాంటి సందేహం లేదని కేవలం జాతీయ నాయకులు వారి అనుభవాలను, తగు సూచనలుగా ద్వారా నూతన కమిటీకి అందించాలని తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ తరఫున జాతీయ కమిటీ నీ కోరారు. భవిష్యత్తులో చేపట్టబోయే చైతన్య కార్యక్రమాల లో అయితేనేమి, సమావేశాలలోనూ తాము జాతీయ నాయకులైన వినియోగదారుల ఉద్యమకారులను సహకారం తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు.

# డాకే నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)కొత్తకోట మండలం,కానాయ పల్లి తండలో ఇటీవల అనారోగ్యంతో డాకే నాయక్ భార్య శాంతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు కుమారుడు లక్ష్మణ్ నాయక్ ఆయన భార్యను పరామర్శించి వారికి సానుభూతిని తెలిపారు, మరియు తాండవాసులు పెద్దలు హనుమంతు, తమిళ నాయక్, అంజి నాయక్, రాములు నాయక్ తదితరులను వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, వారితో పాటు కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎం.పి.రావుల





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 13 (నిజం చెపుతాం)పట్టణములో పలు శుభకార్యాలలో రావుల.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మాజీ జె.ఏ.సి చైర్మెన్ ఎం.వేణు గోపాల్ కుమారుడు సాయికృష్ణ వివాహం సవితతో జరిగింది.నూతన వధూవరులను రావుల చంద్రశేఖరరెడ్డి ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మారం.బాలకృష్ణ,సతీష్ గార్ల సోదరుడు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.గుంజి హమాలీ సోదరులు కోట మశమ్మ పండుగ చేసిన సందర్భంగా విందు కార్యక్రమములో పాల్గొని అధ్యక్షులను కార్మికులను సన్మానించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట వాకిటి.శ్రీధర్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్,కుమార్,నందిమల్ల.అశోక్,ఉంగ్లం.తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,యాదయ్య, బాలయ్య,ముద్దుసార్ తదితరులు పాల్గొన్నారు.నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 13(నిజం చెపుతాం)మనూర్ మండల పరిధిలోని దూదగోండ గ్రామం లో ఈరోజు బిరప్ప స్వామి ఉరడమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల సుధాకర్ జిల్లా కాంగ్రెస్ నాయకులుఅనంతరం వారు యజ్ఞ హెూమ పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది అనంతరం గ్రామ కురుమ సంఘం పెద్దలు ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచ్లు, సంగన్న న్యాయవాది వినోద్ పాటిల్,శ్రీకాంత్ రెడ్డి, కురుమ సంఘం సభ్యులు, దూదగోండ గ్రామం పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# జోషి విద్యానికేతన్ చిల్డ్రన్స్ గ్రౌండ్ ని లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 13 ( తనిజం చెపుతాం) )చిల్కానగర్ డివిజన్లోని మర్రిచెట్టు ప్రాంతంలోని స్విమ్మింగ్ పూల్ ఎదురుగా జోషి విద్యానికేతన్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన నూతన చిల్డ్రన్ గ్రౌండ్, స్పోర్ట్స్ అరేనా ఇనాగ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.అనంతరం ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జోషి విద్యానికేతన్ స్కూల్ వారికి పిల్లలకు ఆట స్థలం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని పిల్లలకు చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత కల్పించాలని, జోషి విద్యానికేతన్ వారికి సీ బి ఎస్ సి పర్మిషన్ రావడానికి అభినందిస్తున్నానని తెలుపుతూ, పేద ప్రజలకు మంచి చదువుని తక్కువ ఫీజులతో అందించాలని వారి సంస్థకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తమని కార్పొరేటర్ ని సంప్రదించాల్సిందిగా ముఖ్యంగా పేద ప్రజలకు చాలా తక్కువ ఫీజులతో చదివించాలని అన్నారు. కార్పొరేటర్ బన్నాల గీతా




ప్రవీణ్ మాట్లాడుతూ జోషి విద్యానికేతన్ జగదీష్ జోషి అరవింద్ జోషి కి సి బి ఎస్ సీ స్కూల్ పర్మిషన్ రావడం చిల్కానగర్ ప్రాంతంలో ఉన్న పిల్లలకు చాలా శుభవార్త అని ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలకు తక్కువ ఫీజులతో చదువులు చెబుతూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉప్పల్ మండలంలోనే నంబర్ వన్ (1) స్కూల్ గా పేరుగాంచిన జోషి విద్యానికేతన్ కి మరొకసారి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ వి జోషి, ప్రెసిడెంట్




జోషి ఎడ్యుకేషనల్ సొసైటీ, జగదీష్ జోషి, డ్రెస్ మా మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ ప్రెసిడెంట్ చైర్మన్ జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అరవింద్ జోషి డైరెక్టర్ జోషి ఎడ్యుకేషన్ సొసైటీ, జోషి విద్యానికేతన్ స్కూల్ టీచర్స్ పేరెంట్స్ పెద్ద ఎత్తున పిల్లలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్ ,ముద్దం శ్రీనివాస్ యాదవ్, మొదలగువారు పాల్గొన్నారు

# సీపీకి తల్వార్ బహూకరించిన సిక్ కమిటీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):- సిక్కుల పవిత్ర బైసాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పాముల బస్తీలోని ఫతేపూర్ గురుద్వారా సాహెబ్లో గురుద్వారా కమిటీ సభ్యులు వివిధ భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన పేరుతో తయారు చేయించిన సిక్కుల పవిత్ర తల్వార్ను ప్రతినిధి దర్శన్ సింగ్ సోఖీ కమిటీ సభ్యులతో కలిసి బహూకరించారు.

# యోగా ఇన్స్ట్రక్టర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి




ఎనిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):- ఏఐటీయూసీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో యోగా ఇన్స్ట్రక్టర్ల సమావేశం పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో పని చేస్తున్న యోగా శిక్షకులకు భద్రత కల్పించి రూ.26 వేల వేతనం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో గత 2 సంవత్సరాలుగా ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించడం కోసం యోగా ఇన్స్ట్రక్టర్లను నియామకం చేశారని పేర్కొన్నారు.

# మేడ్చల్ బిజెపి" బస్తీ బాట"లో ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 13 ( నిజం చెపుతాం))వికసిత భారత్ అభియాన్ లో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేగవంతమైన అభివృద్ధికి కంకనబద్దులై పనిచేస్తున్న మోదీ కృషిని తెలంగాణలోని ప్రతి బస్తీకి,పల్లెకు చేరవేసే లక్ష్యంతో బిజెపి నాయకులం కార్యకర్తలందరం పనిచేయబోతున్నామని పేర్కొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి జవహర్ నగర్ వెస్ట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కమల్బిజెపి జవహర్ నగర్ వెస్ట్ అధ్యక్షులు కమల్ అధ్వర్యంలో బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులతో కలిసి వివిధ బస్తీలో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అనేక పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారు,ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ యోజన పథకం



ద్వారా 6 కిలోల ఉచిత బియ్యం డబ్బులు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తున్న ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని దాస్తుంది..మహిళల తమ సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందేందుకు ఎటువంటి తాకట్టులేని రుణాలను ముద్రా యోజన పథకం ద్వారా అందిస్తున్నారు.మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా కోట్లాది మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది..ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు.దేశంలో లక్షలాది కిలోమీటర్ల నూతన రైల్వే లైన్లు..పెద్ద ఎత్తున జాతీయ



రహదారులు..ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల మొన్నటి వరకు భారస,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీల మోస పూరిత మాటలు నమ్మి ఆయా పార్టీలకు ఓట్లు వేయడం వల్ల ఇంకా పెద్ద ఎత్తున జరగాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమల్లోకి రావడం లేదు.ఇకనుండి అయిన మార్పు వచ్చి ప్రజలు బిజెపిని ఆదరించాలన్నారు

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):- జిల్లాలోని విద్యార్థినులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఉచితంగా నిర్వహించనున్నట్లు సీపీ సాయి చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 25 నుంచి మే 2 వరకు నిజామాబాద్ ఆర్.బి.బి.ఆర్.ఆర్ స్కూల్ లో శిబిరం ఉంటుందన్నారు. దీనికి 9,10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులు అర్హులని తెలిపారు. ఇందులో సెల్ఫ్ డిఫెన్స్, మోటివేషన్ సమాజంలో మహిళలపై జరిగే నేరాలపై పోలీస్ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) )విజయ ప్రదాత,రక్షణ ఇచ్చే దైవంగా భక్తులతో పూజలను అందుకునే దేవుడు ఆంజనేయుడు అని ఆయన స్ఫూర్తితో సమాజం ముందుకు వెళితే తప్పక విజయం సిద్ధిస్తుంది అని పేర్కొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,శనివారం మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారం మున్సిపాలిటీ యమ్నంపేట, పీర్జాదిగూడ లోని బుద్ధ నగర్, ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజం లోని అనేక ధోరణులకు ఆంజనేయుడి జీవితం ఆదర్శం. సీతమ్మ తల్లి జాడ కనుగొనే సందర్భంలో ఆంజనేయుడికి నిరాశ,నిస్పృహ కలిగినప్పటికీ వివేకవంతుడైన ఆంజనేయుడు తన లక్ష్యాన్ని విడువలేదు, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు యువత చదువు,ఉద్యోగ ఉపాధి జీవితంలో అదే ఆదర్శాన్ని పుణికిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆయన అభిలషించారు.



# "బస్తీ బాట " చేపట్టిన బిజెపి నాయకులు

**- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం పూలతో అలంకరణ**

**- భాగయత్ లో బొప్పన చెరువు కట్ట మైసమ్మ ప్రాంగణంలో స్వచ్ఛభారత్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తనిజం చెపుతాం)) భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్యక్షులు మర్నేని ఫణేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ సూచన మేరకు బస్తి బాటను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి మీసాల చంద్రయ్య బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్ప రెడ్డి,జిల్లా కో కన్వీనర్ పద్మయ్య పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలతో అలంకరణచేసి నివాళులు అర్పించడం జరిగింది,అనంతరం ఉప్పల్ బాగాయత్ లోని బొపన చెరువు కట్టమైసమ్మ దేవాలయ ప్రాంగణం స్వచ్ భారత్ కార్యక్రమం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి నాయకులతో



కార్యకర్తల తో మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ప్రజలలోకి వేలాలన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి , బలవంత చారి,తీగ విట్టల్ రావు చోలేటి బ్రహ్మాచారి,ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్,సుమన్ శర్మ,పద్మ ఆడెపు రమేష్, గుండె పునిందర్, విజయ్ మధుసూదన్ రెడ్డి,అభిరాం తది తరులు పాల్గొన్నారు .

# హబ్సిగూడా డివిజన్ హరి జన బస్తి - కాకతీయ నగర్ కాలనీ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( నిజం చెపుతాం)క )భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్లి కార్యక్రమం నేడుఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి పసునూరి ప్రకాశ్ రెడ్డి హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హబ్సిగూడా డివిజన్ , కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడా డివిజన్ హరిజన బస్తి కాకతీయ నగర్ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుధాకర్ రెడ్డి, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ చింతల బాబు రావు,నర్సింగ్ రావు, రాజన్న కరిపే పవన్,జవీద్,సాయి, షేక్ షబ్బీర్, గంగాధర్, లక్ష్మీనారాయణ ,రాము,వెంకటేష్, అఖిల్ , చింటూ , శివ లలితా , సురేఖ, జానకి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువ కావాలి,బిజెపి నీ పటిష్టం చేయాలి.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 ( నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చెరువ అయ్యి బిజెపిని పటిష్టం చేయాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం హర్ ఘర్ బిజెపి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పొందిన లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి



కలుసుకుని వారి అనుభవాలు తెలుసుకున్నారు.ఉచిత గ్యాస్,ముద్ర రుణాలు,చేనేత కార్మికులను కలిసి వారు అభివృద్ధి చెందిన విషయాలను తెలుసుకున్నారు.లబ్దిదారులు కేంద్రం పతకాలే తమకు దిక్కని రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమి లేదని వాపోయారు.ఈ సందర్భంగా నందు,వినోద్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వానికి బిజెపికి ప్రజలు అండగా నిలువాలని దేశం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రధాని నరేంద్రమోడీ కి బాసటగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కి రాజకీయ భిక్ష పెట్టింది మా కుటుంబం: ఎంపీ అరవింద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):- కేసీఆర్కి రాజకీయ భిక్ష పెట్టింది మా కుటుంబమే అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడంపై అరవింద్ స్పందించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎమ్మెల్సీ కవిత సంచులు మోసారని, తాము జాతీయవాదాన్ని, హిందువాదాన్ని మాత్రమే మోస్తున్నామని అన్నారు. తన సంపదను వదులుకొని పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# పేద విద్యార్థులకు రైజు ఇండియా ఫౌండేషన్ సేవలు మరువలేనివి

**-ఈనెల 27 వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**- మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్**

తుంగతుర్తి ఏప్రిల్ 13 నిజం చెపుతాంతుంగతుర్తి మండలంలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని బుద్ధ కనక శ్రీ హైదరాబాద్ లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్నది, నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు జేఎన్టీయూ క్యాంపస్ లో హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడటం పాటు, తను కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ఆమెకు లాప్టాప్ లేక ఇబ్బంది పడుతున్న ఆమెకు రైజ్ ఇండియా ఫౌండేషన్ ఆర్గనైజర్ లు చందన, తిరుమల వేణు నిరుపేద విద్యార్థిని కనక శ్రీ కి తక్షణసాయంగా ₹1,00,000/- (లక్ష రూపాయల) విలువైన లాప్టాప్ తో, ₹30,000/- (ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ఆదివారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు . అనంతరం ఈనెల 27న వరంగల్లో జరిగే



టిఆర్ఎస్ భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ చందన మండల పార్టీ అధ్యక్షుడు,తాటికొండ సీతయ్య గుండ గాని రాములు గౌడ్, గోపగాని రమేష్ ,శ్రీను గౌడుచర్ల సత్యనారాయణ గాజుల యాదగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతి

తిరుమలగిరి ఏప్రిల్ 13 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన దేగావతి రాములు (లంబాడి రాములు -డ్రైవర్) సత్తెమ్మ కుమారుడు దేగవత్ రమేష్(49) హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఆదివారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో డ్యూటీలో మృతి చెందాడు. దీనితో ఒక్కసారిగా తుంగతుర్తి మండలంలో ఒకసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏది ఏమైనా ప్రతి ఒక్కరితో కలుపుకోబోయే గుణం ఉండడం అందరినీ ఒక్కసారి దిగ్భ్రాంతి గురిచేసింది. రమేష్ మృతితో బంధువులు శ్రేయోభిలాషులు సంతాపం వ్యక్తం చేశారు



# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

గరిడేపల్లి ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) ఆదివారం రోజు పొనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ-2 మేళ్లచెరువు వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి సూర్యాపేట ఏమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రామ్ సైదులు, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్, నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కర్ణాకర్ గౌడ్, అనంతు తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కవి,రచయి, నందిగామ రత్నకుమార్ కు సన్మానం

నేరేడుచర్ల ఏప్రిల్, 13(నిజం చెపుతాం న్యూస్): కవి రచయిత నటుడు దర్శకుడు గా సుపరిచితుడై రాష్ట్రస్థాయి కవిత పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్ కు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు 300కు పైగా పాటలు రచించి, తన కవితలతో , సామాజిక అంశాల నేపథ్యంలో చిన్న చిత్రాలు నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రత్నకుమార్ను ఆదివారం పెంచికలదిన్నెలో సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, న్యాయవాది సుంకర ప్రదీప్తి ·అరబండి సావిత్రి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



# .ధాన్యం ట్రాక్టర్ కు తప్పిన ప్రమాదం

**- చిల్లేపల్లి చెరువు దగ్గర కల్వర్టును - ఢీకొన్న ధాన్యం టాక్టర్.**

**- కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలును నియంత్రించాలి.**

నేరేడుచర్ల ఏప్రిల్ 13(నిజం చెపుతాం న్యూస్ ): కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై జరిగేరోడ్డు ప్రమాదాల అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి దగ్గర కల్వర్టు ను ఢీ కొట్టిన రైతు ధాన్యం ట్రాక్టర్ ధాన్యం మొత్తం కింద పోయినాయి. ఆదివారం ధాన్యం ట్రాక్టర్లు విపరీతంగా రావడంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి ఫైమిర్యాలగూడెం రైస్ ఇండస్ట్రీలు ఉండటం వల్ల ధాన్యం టాక్టర్లు హుజూర్నగర్ నేరేడుచర్ల జానపాడు పాలకీడు,గరిడేపల్లి, పెన్ పహాడ్ మండలాల నుంచి దాన్యం ట్రాక్టర్లు మిర్యాలగూడలోని రైస్ మిల్లు దగ్గరికి ధాన్యం విక్రియకు రైతులు ట్రాక్టర్ లు ధాన్యం తీసుకెళ్తుంటారు ఆదివారం ట్రాఫిక్ బాగా పెరగడంతో నేరేడుచర్ల నుంచి చిల్లేపల్లి బాలికల గురుకుల పాఠశాల వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఉండటం వలన గురుకుల పాఠశాల నుంచి చిల్లేపల్లి టోల్గేట్ వరకు డబల్ రోడ్డు



కాటంతో నిత్యం వాహనాలు రద్దీగా ఉండటంతో రోడ్డు వైపున ప్రమాదాలు జరుగుతున్నాయి కావున రోడ్డు విస్తీర్ణం చేసి నాలుగు లైన్ల జాతీయ రహ దారి చేయగలరని రైతులు చిల్లేపల్లి గ్రామ వాసులు ప్రయాణికులు జాతీయ రహదారి ప్రభుత్య అధికారులను కోరుతున్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య గారికి లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘన నివాళి

నెరేడుచెర్ల ఏప్రిల్ 13 నిజం చెపుతాం :లయన్స్ క్లబ్ ఆఫ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రముఖ వనజీవి దరపల్లి రామయ్య గారికి ఘనంగా నివాళులు అర్పించడమైంది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జిలకర.రామస్వామి గారు జోన్ చైర్మన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ %-% "రామయ్య గారు తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణకు అంకితమవుతూ లక్షలాది మొక్కలు నాటి మన సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. మనం కూడా ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. అప్పుడు మాత్రమే కాలుష్యం తగ్గి జీవన విధానంపై మెరుగైన ప్రభావం పడుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్,శ్రీనివాస్ , సుబ్బారావు, జంగయ్య, బాజీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఉత్సవ విగ్రహాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

హుజూర్ నగర్ ఏప్రిల్ 13 నిజం చెపుతాం న్యూస్ కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, టిఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 25 రోజుల క్రితమే వరి కోతలు మొదలై నేడు చివరి దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఉత్సవ విగ్రహాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు బాసిల్లుతున్నాయని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు అమరవరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్స్ తో కుమ్మక్కై కావాలనే ఉద్దేశపూర్వకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతులు కష్టపడి పండించిన పంటను మిల్లర్స్ కి దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వమే అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసి క్వింటాకు ఎం ఎస్ పి 2,320 తోపాటు బోనస్ 500 రూపాయలు కలిపి రైతులకు 2,820 రూపాయలు చెల్లించాలి కానీ మొన్నటి వరకు సన్న రకం వడ్లకు క్వింటాకు రూ 2,400 చెల్లించిన మిల్లర్లు ఇప్పుడు రూ 2,100నుండి 2,200 మాత్రమే చెల్లిస్తున్నారని ఇది ఎక్కడ అన్యాయమని రైతులు ప్రశ్నిస్తే మేము పెట్టే ధర ఇంతే ఇష్టముంటే అమ్ము లేకపోతే వెనక్కి తీసుకెళ్ళమని తెగేసి చెబుతున్నారని రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారని వాపోయారు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం లోనే ఈ పరిస్థితి ఉంటే రాష్ట్రమంతటా రైతాంగం పరిస్థితి ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు అని అన్నారు ఐకెపి మరియు ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నియోజకవర్గం లో విస్తారంగా పండుతున్న చింట్లు, హెచ్ఎంటీ రకం ధాన్యంను కొనుగోలు చేయడం లేదని వీటి కొనుగోలు పట్ల ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆదేశాలు



లేవని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చెబుతున్నారని తెలిపారు ధాన్యం తూకంలో మిల్లర్స్ ఒక్కో బస్తాకు రెండు కేజీలు కోతలు పెడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు గత కెసిఆర్ ప్రభుత్వంలో ఎటువంటి కష్టాలు లేకుండా రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు కెసిఆర్ దార్శనికత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కృషి వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు కానీ నేడు ప్రభుత్వ అనాలోచితి నిర్ణయాలు నీటి నిర్వహణ లోపం వల్ల వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయి, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మాజీ సర్పంచ్లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి పత్తిపాటి రమ్య నాగరాజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు వుస్తెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన మట్టల ఆదివారం పండుగ

హుజూర్ నగర్ ఏప్రిల్ 13 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పరిధి గోవిందాపురం లో సీఎస్ఐ సెయింట్ జాన్ చర్చి నందు మట్టల ఆదివారం పండుగను సంఘం ఘనంగా నిర్వహించింది ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువుని ఆనాటి యూదులు ప్రధానులు అధిపతులు అందరూ కలిసి శిలువ వేయడానికి కొద్ది రోజులు ముందు ఆ ఎరుషలేము పురవీధుల్లో ఏసుప్రభు వారిని అక్కడ ప్రజలు ఊరేగించుతూ యూదుల రాజుకు జయం జయం అనుకుంటూ ఒక చిన్న గాడిద మీద ఆయన్ని కూర్చోబెట్టి ఖర్జూర మాటలు పట్టుకుని దారి పొడవునా తమ వస్త్రాలను పరచి ఆయనకి స్వాగతం పలుకుతూ దానికి సాదృశ్యంగా ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగను



జరుపుకుంటున్నారు అని ఆయన తెలియజేశారు

# రాజ్యాంగ సృష్టికర్తకు తప్పని వెన్నుపోటు : పోకల

గరిడేపల్లి ఏప్రిల్ 13 (నిజం చెపుతాం) భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు తను నమ్ముకున్న ఖాన్ గ్రెస్ పార్టీ నుంచి వెన్నుపోటు తప్పలేదని భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు తీవ్రంగా ఆక్రోషించారు. ఆదివారం రోజు మండల కేంద్రంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నాటి ప్రధాని నెహ్రూ తీసుకున్న ఆక్షేపనీయ విషయాలను ఎదిరించి మాట్లాడటంలో అంబేద్కర్ సమర్థంగా వ్యవహరించేవారన్నారు. దీంతో ఆనాడు పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల్లో అంబేద్కర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలిపి చట్టసభల్లోకి రానీయకుండా కుట్రపూరితంగా అడ్డుకున్నారన్నారు. అపర చాణిక్య మేధావి, రాజ్యాంగ పితామహుడు, భారత జాతి ముద్దుబిడ్డ కు జరిగిన ఘోర వెన్నుపోటును పటాపంచలు చేస్తూ భారతీయ జనతా పార్టీ నాటి జనసంఘ్ వ్యవస్థాపకులు డా%శ్రీశ్రీ% శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ లు రాజ్యసభకు నామినేట్ చేస్తూ చట్టసభలకు పంపించారన్నారు. ఈ దుష్ట కాంగ్రెస్ కుటుంబ పార్టీ ఆధిపత్యం కొరకు ఎందరో స్వాతంత్ర పోరాట యోధులను చరిత్ర లేకుండా చేసి, మొత్తం పేరు ప్రఖ్యాతులు ఒకే కుటుంబం కొట్టేసేలా ప్లాన్ చేసిందో, వెన్నుపోటు పన్నాగాలను పన్నిందో చరిత్ర చూస్తే అర్థమవుతుందన్నారు. సుమారు 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ కి భారత భారత రత్న బిరుదుని కూడా ఇవ్వకుండా అగౌర పరిచిందన్నారు.



భారతజాతి ఆణిముత్యానికి నాడు చట్టసభలకు పంపించిన, నేడు భారతరత్న బిరుదు ప్రధానం చేసిన భారతీయ జనతా పార్టీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని పల్లె నా గౌరవ భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలను పండుగలా జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకల ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తాళ్ల నరేష్, బెల్లంకొండ ఉపేందర్, పులిచింతల నరేందర్ రెడ్డి, మట్టా రెడ్డి, నర్సింగ్ వినయ్, బంటు అంజి తదితరులు ఉన్నారు.

# సినీఫీల్డ్ లో ఉత్తమ పురస్కారాలు అందుకున్న కలకొండ కుటుంబ

మాడ్గుల ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన కలకొండ నరసింహ హేమలత రూపొందించిన మన కుటుంబం కథ చిత్రం,మన కుటుంబం మూవీలో సినిమా విడుదలకు ముందే వారు పాడిన నేనెళ్ళిపోతున్న అనే పాట,పల్లెటూరు గొప్పతనం గురించి వివరించిన పాటలను సీనియర్ సినీ రచయితలు విని ఉత్తమ పురస్కారాలు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ మేరకు ఆదివారం బల్లెం వారి పురస్కారాలలో హైదరాబాదులోని ఫిలిమ్ ఛాంబర్ లో వేణుగోపాల చారి, రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ రచయితగా, ఉత్తమ ప్రొడ్యూసర్ గా కలకొండ నరసింహ హేమలతలకు విడివిడిగా పురస్కారాలు అందజేసినట్లు వారు చెప్పారు.



# ప్లీజ్ ఇంకొక అవకాశం అని వేడుకుంటున్న యువత

మాడ్గుల, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం): కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి,వ్యవసాయ అనుబంధ రంగాలకు తోడ్పాటు అందించాలని,నిరుద్యోగ యువత శక్తిసామర్థ్యాలు దేశ సంపద సృష్టించడానికి ఉపయోగపడాలని రాజీవ్ యువ వికాసంతో ఆయా కుటుంబాలలో వెలుగులు నింపాలనే సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ ఆలోచనలకు, మాడుగుల మండలం నుండి సుమారు 500 మంది ఆశావహులు రాజీవ్ యువ వికాసంలో నమోదు చేసుకోగా,సర్వర్ మొరాయించడంతో 1000 పైచిలుకు ఆశావహులు ప్రభుత్వ నిర్ణయంకోసం,గడువు పెంచేందుకు యువత ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది.గత నెల 17న రాజీవ్ యూవ వికాస పథకాన్ని ప్రారంభించి 18 నుండి ఈ నెల 4 వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని ప్రభుత్వం సూచించగా సెలవులు తదితర కారణాలవల్ల ఈనెల 14 వరకు ప్రభుత్వం పొడిగించడం సభబె.ఆశావహులు ఆన్లైన్ నిర్వాహకుల చుట్టూ తిరుగుతున్న 9 వ తారీకు నుంచి సర్వర్లు మొరాయిస్తున్నాయనిఆన్లైన్ నిర్వాహకులు సెలవిస్తున్నారు ప్రభుత్వం పెద్ద మనసుతో మరికొంత సమయం ఇవ్వాలని యువత ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ లో నిర్వహించిన హనుమాన్ జయంతి శోభ యాత్రకు

అంబర్పేట్ : ఏప్రిల్13( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే స్వామివారికి ప్రజలందరూ ఆనందంగా అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభాయాత్రని ప్రారంభించారుఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు



# నిజమైన రైతులకు న్యాయం జరిగేనా

మాడ్గుల ఏప్రిల్ 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్, అప్పారెడ్డిపల్లి,ఆవురుపల్లి వీటితోపాటు మండలంలోని తదితర గ్రామాలలో గత 50 సంవత్సరాల క్రితం భూములు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న పేద రైతులకు పట్టాలు ఇచ్చిన విషయం విధితమే.ఆ భూములను ఆసరాగా చేసుకొని కొంతమంది మధ్య దళారులు ఉన్న భూమి కంటే ఎక్కువ భూమిని సృష్టించి మండల స్థాయి అధికారులను మచ్చిక చేసుకొని ధరణిలో నమోదు చేయించినట్టు విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి ఇర్విన్ లో సర్వే నెంబర్ 886,అప్పారెడ్డిపల్లిలో సర్వే నెంబర్లు 65,95,98,116 అవురుపల్లి రెవెన్యూ శివారిలో సర్వే నెంబర్ 238,264 లో వీటితోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములపై నెలకొన్న సమస్యలను నేడు ప్రారంభించే భూమాతలోనైనా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వం నుంచి




వచ్చే అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా మండల స్థాయి అధికారులు కృషి చేయాలని నిజమైన ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నా బీద రైతులు సంబంధిత అధికారులను,ప్రజా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# దుర్గామాత నల్ల పోచమ్మ టెంపుల్ 39వ వార్షికోత్సవం..

**- అమ్మవార్లకు ప్రత్యేక పూజలతో పాటు హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం...**

గండిపేట్, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ బాపు నగర్ లో దుర్గామాత, నల్ల పోచమ్మ టెంపుల్ 39 వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో 39 వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలయంలో దుర్గామాత తో పాటు నల్ల పోచమ్మ అమ్మవార్లకు కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా అభిషేకాలతో పాటు హెూమము, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కూడా కొనసాగింది. సత్యనారాయణ స్వామి వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్ర శ్రీనివాస్, లక్ష్మందాస్, నాగపురి యాదయ్య, లంగర్ హౌస్ వైశ్య సంఘం



మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్, జ్ఞానేశ్వర్, మహేష్ కుమార్, వెంకటేష్, భాగ్యలక్ష్మి, ఈశ్వర్ ప్రసాద్, మాధవి లత, జతిన్, దేశ వెంకట్రావు, సరళ తదితరులు పాల్గొన్నారు.

# పురవీధులలో మారు మ్రోగిన హెూసన్న నినాదాలు..

కల్లూరు ఏప్రిల్ 13(నిజం న్యూస్)కల్లూరు పట్టణ పరిధిలోని క్రీస్తు రాజు మందిరం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా కల్లూరు జాతీయ రహదారిపై ఉన్న లిటిల్ ఫ్లవర్ చర్చి వరకు పురవీధులలో హెూసన్న నినాదాలతో మారు మ్రోగాయి శాంతి ప్రేమ దానధర్మాలకు త్యాగాలుకు నిలయం తపస్ కాల ఉపవాస దీక్షలు అని కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ జోషి అన్నారు. ఆదివారం కల్లూరు పట్టణంలోని పునీత చిన్న తేజమ్మ దేవాలయంలో మ్రాని కొమ్మల ఆదివార%శీ% ఆనాడు యేసయ్యను గాడిద పిల్లపై వీధి వీధులలో ఊరేగించి జై హెూసన్న అనే నినాదంతో పులకించే నాట్యాలతో ఆనందాలతో యేసయ్యను పురవీధులలో ఊరేగించిన విధానాన్ని నేడు మన వీధులలో ఎంతో గొప్పగా యేసయ్య మన మధ్యన ఉన్నాడని భావించి హెూసన్న నినాదాలతో జయ జయ గీతాలతో ఆలపిస్తూ భారీ ర్యాలీని నిర్వహించుకోవటం వందలాదిక ఈ కార్యక్రమంలో పాల్గొనడం యేసుని యొక్క ప్రేమ ప్రతి ఒక్కరు నిలకడగా నిలిచి ఉన్నదని అందుకు నిదర్శనమే ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆదర్శమని కల్లూరు విచారణ గురువులు సురేష్ జోషి అన్నారు అనంతరం పూజా బలిని నిర్వహించి వారం రోజులపాటు జరిగే ఉపవాస కాలంలోని ఆఖరు ఘట్టాలు మొదలయ్యాయని యేసయ్య చిందించిన రక్తము, ఆయన పడిన శ్రమ, అనుభవించిన కష్టము, రాళ్లతో కొట్టబడి బాధించబడి, ఉమ్మి వేయబడి ,యేసయ్య సిలువ వేసిన ఘడియలు ఆసన్నమయాయని తపస్ కాల ఉపవాస దీక్షలు



పురస్కరించుకొని ,ప్రతి ఒక్కరు భక్తి విశ్వాసంతో మెలగాలని, దానధర్మాలతో ఉపవాస దీక్షలో పాల్గొనాలని కల్లూరు విచారణ పరిధిలో ఉన్న పది గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు పవిత్ర గురువారము రాత్రి శిశువుల పాదాలు కడుగుట, కడరాత్రి భోజనంతో మొదలుకొని పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే ) కల్లూరు పట్టణంలోని అన్ని వీధులలో సజీవ సిలువ మార్గము లో పాల్గొని యేసు యొక్క మహిమలను తెలుసుకొని పాప విమోచనానికి నివారణ మార్గంగా ఆయన కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విచారణ కన్య స్త్రీలు, కల్లూరు ప్యారిస్ కమిటీ, మర్యాదలం సభ్యులు, ఉపదేశకులు, యువకులు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోనకల్ , ఏప్రిల్ 13, నిజం చెపుతాం: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల ముఖ్య నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందించారు. బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన మరీదు మౌనికకు రూ. 25000, గోవిందాపురం (ఎల్ )గ్రామానికి చెందిన రాచ బంటి బ్రహ్మంకు రూ. 20000, ముష్టికుంట గ్రామానికి చెందిన దొడ్డ వెంకటేశ్వర్లు కు రూ. 32,500 మంజూరు కాగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు,




బోయినపల్లి మురళి, చింతలచెరువు లక్ష్మీనారాయణ, ఊటుకూరి బాలకృష్ణ, చిలక శివ, కొల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

లోకేశ్వరం, ఏప్రిల్ 13 (నిజం చెపుతాం )రైతులు వరి ధాన్యం కొనుగోళ్ల ను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. ఆదివారం ముధోల్ మండలంలోని వడ్తలా, లోకేశ్వరం మండలంలోని కనకాపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన



సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో ముధోల్ నియోజకవర్గం లో పెద్ద మొత్తంలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరి ఏ గ్రేడ్ రకం క్వింటాల్ ధర 2320 రూపాయలు, బి గ్రేడ్ రకం 2300 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, సీనియర్ నాయకుడు నర్సాగౌడ్, లోకేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, నాయకులు భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# రావినూతల గ్రామంలో గ్రామ చలో బస్తీ చలో కార్యక్రమం

బోనకల్ ,ఏప్రిల్ 13. నిజం చెపుతాం:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి పిలుపుమేరకు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో గ్రామ చలో బస్తీ చలో కార్యక్రమం బోనకల్ బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావినూతల గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని శుభ్రంగా కడిగి శుద్ధి చేయడంతో పాటు విగ్రహం చుట్టూరు ఉన్న చెత్తను ఊడ్చి తొలగించడం జరిగిందని అన్నారుఅదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన మహానుభావులనీ అటువంటి మహనీయుడిని కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిపి ముంబైలో జరిగినటువంటి ప్రత్యక్ష ఎన్నికలలో బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఓడించడం జరిగిందని, అన్నారులిఅంబేద్కర్ ఆశయ సాధన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని అన్నారుఈ యొక్క కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు



సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల బిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారావు , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవికుమార్, మహిళా మోర్చా నాయకురాలు సంగీత, మండల నాయకులు మల్లాచారి , కోటేశ్వరరావు, యువమోర్చా నాయకుడు పరుశురాం, ఓబీసీ మోర్చా నాయకుడు పరుశురాం, మండలం నాయకులు శాస్త్రి , తదితరులు పాల్గొన్నారు

# రావినూతల, పెద్దబీరువల్లి గ్రామాల్లో జై బాపు..., జై భీమ్ ... జై సంవిధాన్ కార్యక్రమం







**- బిజెపి కుతంత్రాలను తిప్పి కొట్టాలి**
**- ప్రభుత్వ పథకాల అమలుపై ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకులు**
**- దేశ సమగ్రతను కాపాడటం కాంగ్రెస్ తోనే సాధ్యం**
**- దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ**

బోనకల్,ఏప్రిల్ 13 నిజం చెపుతాం:రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు అన్నారు. మండల పరిధిలోని రావినూతల, పెద్దబీరువల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ముందుగా , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఆసంగుల కోటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు వట్టి కొండ రామకృష్ణ, పి నాగేశ్వరరావు
ఇందిరా గాంధీ, నెహ్రూ గాంధీ, మహాత్మా గాంధీ, విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించి, పాదయాత్ర ప్రారంభించారు, ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ%ొ% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. అనంతరం మధిర మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంధం ప్రమీల,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య బద్రునాయక్,గాంధీ పదం నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ జానీ, బోయినపల్లి మురళి,మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, పెద్ద బీరువల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆళ్ళ మోహన్రావు, బోనకల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి, వీరభద్రం ఆయా గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీపీ మండల చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించిన బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 13 (నిజం చెపుతాం)ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నీ ప్రభుత్వఏరియా ఆసుపత్రి ఆవరణలో తెలంగాణ బీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆద్వర్యంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇకార్య క్రమంలో తెలంగాణ బీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి ప్రత్యేక ఆహ్వానితులగ పాల్గొని బీపీ మండల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ, బీసీ ల రిజర్వేషన్ ల కోసం చేసిన కృషిని కొనియాడారు. ఇరోజు బీసీలు అనుభవిస్తున్న, బీసీ రిజర్వేషనులు బీపీ మండల గారి త్యాగ ఫలితమే అన్నారు. కావున వీరి చేసిన కృషిని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, వీరి జయంతి, వర్ధంతి లనుదేశ వ్యాప్తంగా



అధికారికంగా,నిర్వహించాలని, డిమాండ్ చేశారు. ఇ కార్య క్రమంలో రాజన్న, సినన్న రమేశ్, మహేశ్, సాయన్న, తది తరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్ దే

కరీంనగర్ ఏప్రిల్ 13 నిజం చెప్పుతాంఅణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన చమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్



చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతాభవన్, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ మీదుగా కోర్టు చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం అక్కడ బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్... జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే. దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే.